# పత్రికా ప్రకటన

**తేది:23.08.2023**

ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ విభాగం ఆచార్య జయలలిత ఆధ్వర్యంలో “వచన పున:పఠనం” అన్న అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరు ఆర్ట్స్ కళాశాల నుండి డా.రుద్రేష్ అడరంగి విచ్చేసి ప్రసంగిస్తూ... 13వ శతాబ్దం నుండి వచన సాహిత్యం ప్రారంభమైందని.. వచన సాహిత్యం ఎంత గొప్పదో వివరించారు. వచన సాహిత్యం చాలా గొప్ప గొప్ప విషయాలు చెప్తూ వచ్చిందని.. కొత్త కొత్త స్టడీస్‌కు వనరులగా ఉపయోగపడుతుందన్నారు. కేవలం సాహిత్యానికే కాకుండా భౌగోళిక శాస్త్రం, బయోలజీ, బాటనీ, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్ వంటి వాటికి సంబంధించి అనేక విషయాలకు కనెక్ట్ అవుతుందన్నారు. ద్రావిడ భాషల్లో కంపారిటివ్ స్టడీస్‌కు మూలంగా ఉంటుందన్నారు. అదేవిధంగా సృష్టిలోని అన్ని జీవాలకు మంచి చేసేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.

వర్శిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని వర్శిటీలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీన్ ఆచార్య బి.ఎస్.శివకుమార్ మాట్లాడుతూ... ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కన్నడ విభాగం ఆధ్వర్యంలో ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు.

ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాల నుండి విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా వీక్షించారు. అదేవిధంగా వారి సందేహాలను ప్రత్యేక ఉపన్యాసకులు డా.రుద్రేష్ అడరంగి నివృత్తి చేశారు.

అనంతరం ప్రత్యేక వక్తగా విచ్చేసిన డా.రుద్రేష్ అడరంగిని వర్శిటీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.దుర్గాప్రవీణ్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


ವಿಶೇಷ ಉಪನ್ಯಾಸ
ವಚನಗಳ ಮರು ಓದು
MAXHUB


ವಿಶೇಷ ಉಪನ್ಯಾಸ
ವಚನಗಳ ಮರು ಓದು
MAXHUB


ವಿಶೇಷ ಉಪನ್ಯಾಸ
ವಚನಗಳ ಮರು ಓದು
MAXHUB




ಅಧ್ಯಯನ ವಿಭಾಗ, ಕುಪ್ಪಂ

